క్లుప్తంగా

పసుపుకొమ్ములతో శ్యామలాంబకు అలంకరణ



పసుపుకొమ్ములతో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్యామలాంబ తల్లి

సాలూరు: పట్టణంలోని శ్యామలాంబ తల్లిని శ్రావణ మంగళవారం పసుపుకొమ్ములతో ప్రత్యేక అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు

పార్వతీపురం: గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో వైద్యసిబ్బందిని నియమించాలని కోరుతూ చేస్తున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట 8వ రోజు గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన దీక్షలను చేపట్టారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించేంతవరకు తమ దీక్షలను కొనసాగిస్తామని గిరిజన సంఘం నాయకులు స్పష్టం చేస్తున్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమసంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, గిరిజన సంఘం నాయకులు పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, తాడంగి సాయిబాబు, గౌరీశ్వరి, గణేష్, సుజాత, పార్వతీశం తదితరులు పాల్గొన్నారు.

పొలం గట్లపై కంది మొక్కలు వేసుకోవాలి

సీతానగరం: మండలంలో వరి ఉభాలు జరిగిన పొలం గట్లపై కంది పంట సాగు చేయడం వల్ల రైతులకు అధిక ఆదాయం వస్తుందని ఏఓ ఎస్. అవినాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కాశీపేట గ్రామంలో వరినాట్లు వేయడం పూర్తి చేసిన రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరినాట్లు వేసిన పొలం గట్లచుట్టూ కంది మొక్కలు వేయడం వల్ల పంటకు రక్షణగా ఉంటుందని, ఫలసాయం వస్తుందన్నారు. కంది విత్తనాలు రైతు సేవాకేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు

సాలూరు: వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోల రికార్డులను తనిఖీ చేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించిన 8 మంది ఆటోవాలాలకు జరిమానా విధించారు.

అసలైన రైతులకు భూములు చెందాలనే రీసర్వే

సీతానగరం: అసలైన రైతుల భూముల పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేసిన రీసర్వే సమగ్రంగా నిర్వహించి భూముల సమస్యలను పరిష్కరించనున్నట్లు రాష్ట్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్(సీఎల్ఆర్) అదనపు డైరెక్టర్ రోణంకి గోవిందరావు అన్నారు. ఈ మేరకు సీతానగరం మండలంలో రీసర్వేనిమిత్తం ప్రకటించిన పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన లచ్చయ్యపేటలో గ్రామసభ సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ ఆధ్వర్యంలోమంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సీఎల్ఆర్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ, సర్వే సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించే రీసర్వే సందర్భంగా పురస్కరించుకుని భూములకు సమస్యలున్నాయా? లేదో రైతులు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాలకొండ సబ్‌కలెక్టర్ సి యశ్వంత్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ ప్రసన్నకుమార్, హెచ్‌డీటీ ఉమామహేశ్వరరావు, సీఎస్‌డీటీ రమేష్‌నాయుడు, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్పంచ్ వి.సన్యాశినాయుడు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో ఆటలపోటీలు



పోటీల్లో పాల్గొన్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు

సాలూరు రూరల్: సరస్వతి విద్యాపీఠం విజయవాడ సమితి విజయనగరం విభాగ్ స్థాయి ఆటల పోటీలు సాలూరు మండలం మామిడిపల్లిలోని సరస్వతీ శిశుమందిరం పాఠశాల కేంద్రంగా మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలలో నెల్లిమర్ల, మామిడిపల్లి, సాలూరు, బొబ్బిలి విద్యార్థులు పాల్గొన్నారు. లాంగ్‌జంప్, హైజంప్ కబడ్డీ పోటీలలో మామిడిపల్లి విద్యార్థులు ప్రథమ స్థానం, ద్వితీయ బహుమతి నెల్లిమర్ల పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ ఆటల పోటీల్లో గ్రామ సర్పంచ్, సరస్వతీ శిశుమందిర్ సభ్యురాలు సువ్వాడ శశికళ, సువ్వాడ రామకృష్ణ, సువ్వాడభరత్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



చెరువును తలపిస్తున్న అఫీషియల్ కాలని (ఫైల్)

పొంచి ఉన్న ముంపు.. కానరాని కనువిప్పు

- చెరుకుపల్లి గెడ్డ నీటితో మునుగుతున్న లోతట్టు ప్రాంతాలు
- చెరువుల కబ్జాతో పట్టణంలోకి వస్తున్న వరదనీరు

సాలూరు: కొద్దిపాటి పెద్ద వర్షం పడినా సాలూరు పట్టణ ప్రాంత ప్రజలకు ఆందోళనే. వర్షం తీవ్రత పెరిగే కొద్దీ ముఖ్యంగా పట్టణంలోని రామాకాలనీ, అఫీషియల్ కాలనీ ప్రజలలో ఆందోళన అధికమవుతుంది. వర్షం అధికంగా పడితే తమ ఇళ్లు మునిగిపోతుండడం, రాకపోకలు నిలిచిపోవడం, పరిసరాలన్నీ చెరువులను తలపించడం వారికి షరామామూలుగా జరుగుతున్న సంఘటనలే.ఈ వరద ఉధృతి అధికంగా సాలూరు కాలనీలను తాకడానికి ప్రధాన కారణం చెరుకుపల్లి గెడ్డగా స్థానికులు, అధికారులు భావిస్తున్నారు.

ఆక్రమణకు గురైన చెరువులు

పాచిపెంట మండలంలోని పారమ్మకొండపై నుంచి జారే వర్షపు నీరు కర్రివలస పంచాయతీ మూలవలస, చాపరాయివలస, ఇటుకవలస, పి.కోనవలస పంచాయతీ పి.కోనవలస, గంగందొరవలసల మీదుగా చెరుకుపల్లి గెడ్డ ప్రవహిస్తుంది. ఈ గెడ్డ కింద సుమారు 8 చెరువులు ఉండేవి. దీంతో వర్షం ఎంత ఉధృతంగా పడినా ఈ గెడ్డ నీరు ఈ చెరువుల్లోకి చేరేది. ఈ చెరువులు నిండిన తరువాత నీరు పట్టణానికి వచ్చేది. దీంతో పట్టణానికి పెద్ద ఇబ్బంది ఉండేది కాదు. అయితే క్రమేణా ఈ చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. ముఖ్యంగా శ్యామల గౌరీపురం వెనుక ఉన్న సింగసాగరం చెరువు, చీపురువలస సమీపంలో రేవళ్ల చెరువు, చెరుకుపల్లి సమీపంలో దేవతల చెరువు, సాలూరు మండలంలోని జీగిరాం సమీపంలోని గల జగ్గుపండ బంద, చేపవాని చెరువు, కృష్ణరాజు చెరువులు కొంత ఆక్రమణలకు గురయ్యాయి. వాటిని ఆక్రమించుకుని పంట పొలాలుగా మార్చేశారు. పైగా పట్టణ శివారులో భూముల వద్ద ఇండ్లు, లే అవుట్‌లుగా మార్చి ప్రహరీలు కట్టిన నేపథ్యంలో పెద్దగెడ్డ కాలువ నీరు, ఈ చెరుకుపల్లి గెడ్డ నీటి ఉధృతి పెరిగితే నేరుగా

వర్షం పడితే మునిగిపోతుంది



ఏ మాత్రం పెద్ద వర్షం పడినా రామాకాలనీ, అఫీషియల్ కాలనీలు మునిగిపోతున్నాయి. వర్షాలకు చెరుకుపల్లి గెడ్డ నీటి ఉధృతికి మా ప్రాంతమంతా చెరువుగా మారడం పరిపాటైంది. పాలకులు,అధికారులు సమస్య పరిష్కరించాలి.

– తాడ్డి రమణ, అఫీషియల్ కాలని నివాసి, సాలూరు పట్టణం

పట్టణానికి మరింత ఉధృతంగా వర్షపు నీటి ఉధృతి తాకి పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపు బారిన పడే ప్రమాదముంది. పట్టణంలోను పలు చెరువులు యథేచ్ఛగా ఆక్రమణలకు గురైన క్రమంలో ఈ ముంపు తీవ్రత మరింత పెరిగే ఆస్కారం ఉంది. వర్షాల ఉధృతి పెరిగి పట్టణంలో పలు ప్రాంతాల్లో నీటము నిగే లోపు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

రైతులకు మేలు

ఆక్రమిత చెరువులు పూర్వస్థితికి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటే ఈ నీరు వృథాగా పోకుండా చెరువుల్లో చేరి, రైతులకు సాగునీరు లభించే అవకాశం ఉంటుంది. భూగర్భజలాల స్థాయి పెరిగి ప్రజలకు ఉపయోగ పడుతుంది. ఈ దిశగా అధికారులు ఆలోచించాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.



ముంపునకు గురైన రామాకాలనీ (ఫైల్)

ఉచిత బస్సు పేరుతో ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దు

- సీఐటీయూ నాయకులు



పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

పార్వతీపురం టౌన్: ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తోందని, దీనివల్ల లక్షలాదిమంది ఆటో కార్మికుల ఉపాధి పోతుందని ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్వతీపురం పాత బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్ల కోసం అనాలోచిత పథకాలు అమలు చేసి కొంతమందికి మేలు చేస్తున్నప్పటికీ మరి కొంతమందికి తీవ్ర నష్టం చేకూర్చే హామీలు ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాలో సుమారు ఐదు వేల మంది కార్మికులు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఉచిత బస్సు పథకం వల్ల సుమారు 15 వేల మంది ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని, ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పథకం అమలు చేయాలని ప్రతి ఏడాది పరిహారం చెల్లించాలని, ఇప్పటికే తీసుకున్న ఆటో రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, పార్వతీపురం కన్వీనర్ బి.సూరిబాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి సంచాన ఉమామహేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగభూషణ్, సింహాచలం, కార్తీక్, అప్పలనాయుడు, సంభాన చిన్న, నరసింహ, నారాయణ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో మిగులు సీట్ల భర్తీ

సాలూరు: స్థానిక పీఎన్‌బొడ్డవలస గురుకుల పాఠశాలలో 5 వతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్న మిగులుసీట్లు భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ఎన్‌మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 53 సీట్లు, 6వ తరగతిలో 13 సీట్లు, 7వ తరగతిలో 21 సీట్లు, 8వ తరగతిలో 10 సీట్లు, 9వ తరగతిలో 10 సీట్లు, పదవతరగతిలో 15 సీట్లు, ఇంటర్మీడియట్ ప్రథమసంవత్సరంలో 42 సీట్లు, ద్వితీయ సంవత్సరంలో 31 సీట్లు ఖాళీలున్నాయన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే మిగులు సీట్లలో తక్షణ ప్రవేశాల కోసం బుధవారం పాఠశాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

- 75 మంది విద్యార్థులను చేర్పించిన వారికి సత్కారం



సన్మాన గ్రహీత ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే బి.విజయచంద్ర

సీతానగరం: మరిపివలస ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడానికి కృషిచేసిన ఉపాధ్యాయులసేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. మరిపివలస ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయుడు వి.తవిటినాయుడు ఆధ్వర్యంలో జరిగిన సత్కారసభలో పాల్గొన్న ఎమ్మెల్యే బి.విజయ చంద్ర మాట్లాడుతూ 2025–26 విద్యాసంవత్సరానికి ఉపాధ్యాయులు పలుగ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటుచేసి 75 మంది విద్యార్థులను జాయిన్ చేయడం చిన్న విషయం కాదన్నారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

ఐఎస్ఐ మార్కు లేని హెల్మెట్లు చట్టరీత్యా నేరం



టి.దుర్గాప్రసాద్

పార్వతీపురంటౌన్: ఐఎస్ఐ మార్కులేని హెల్మెట్లు అమ్మినా, కొన్నా చట్టరీత్యా నేరమని జిల్లా రవాణా శాఖాధికారి టి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లను మాత్రమే ఉపయోగించి, ఆపద సమయంలో ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఐఎస్ఐ మార్కు లేకపోయినా, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపినా అపరాధ రుసుము విధించడంతో పాటు మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ విక్రయదారులు, ద్విచక్ర వాహన డీలర్లు ఐఎస్ఐ మార్కులేని హెల్మెట్లు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే షోరూంను సీజ్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

సాలూరు: రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సింహాచలం, విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సుమారు వంద మంది విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చి నాలుగు నెలలు అవుతున్నా నేటికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం అన్యాయమన్నారు.వెంటనే డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్, ఏఎన్ఎం, వార్డెన్లు, వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలి. సాలూరు పీజీ కళాశాలలో ఎనలిటికల్ కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్ చేర్చాలి. పార్వతీపురం, పాలకొండ, గుమ్మలక్ష్మీపురంలలో పీజీ సెంటర్‌లు ఏర్పాటు చేయాలి. ఏ షరతులు లేకుండా తల్లికి వందనం ఇవ్వాలని, డిగ్రీలో మేజర్, మైనర్ ఆన్సర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఐటీడీఏ క్యాంటీన్ నిర్వహణకు బహిరంగ వేలం

పార్వతీపురంటౌన్: సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, పార్వతీపురం పట్టణంలోని ఐటీడీఏ క్యాంటీన్ నిర్వహణను బహిరంగ వేలం ద్వారా గిరిజన అభ్యర్థులకు కేటాయించడానికి ఆహ్వానిస్తున్నా మని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 1న క్యాంటీన్ నిర్వహణకు జరగబోయే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. క్యాంటీన్ నిర్వహణకు రూ: 30 వేలు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ, పార్వతీపురం పేరున జమ చేయాలని సూచించారు. ప్రతి నెలా రూ.2వేలు అద్దె చెల్లించాలన్నారు. ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు ఐటీడీఏ క్యాంటీన్ నిర్వహణకు బహిరంగ వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.



బర్లిలో ర్యాలీ చేస్తున్న నాయకులు

- మాజీ ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలి. సంక్షేమ పాలన అందించాలి. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ప్రజల కష్ట, సుఖాలలో భాగస్వాములుగా ఉండాలి తప్ప ప్రజలను మోసంచేసి, నయవంచన చేసేదిగా ఉండకూడదని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం బలిజిపేట మండలంలోని బర్లి గ్రామంలో చంద్రబాబు ష్యూరిటీ–మోసం పక్కా గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం లేదు కదా ప్రజలను మోసం చేస్తోందన్నారు. చంద్రబాబు ష్యూరిటీ–మోసం పక్కా గ్యారంటీ కార్యక్రమం ఉద్దేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవడంతో ప్రజలకు అండగా ఉండి కూటమి ప్రభుత్వం మెడలు వంచి సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునివ్వడంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 13నెలల కాలంలో లక్షల కోట్లు అప్పుచేసిన కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఏం చేస్తోందో ప్రజలే గుర్తించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీకాంత్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడాను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రజలను మోసం చేసే పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, బర్లి ఎంపీటీసీ శారద, పి.నారాయణరావు, మహేష్‌మాస్టారు, బి.కృష్ణ, జగ్గునాయుడు, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి టి.ప్రసాదరావు, ఆర్గనైజేషనల్ కార్యదర్శి కె.మోహనరావు, వైఎస్సార్‌సీపీ మండల యువజన సంఘం అధ్యక్షుడు రణదేవ్ లక్ష్మణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏసు, రైతు విభాగం మండలశాఖ అధ్యక్షుడు జి.సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై నిర్బంధం విడనాడాలి



మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన

సాలూరు: మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వ నిర్బంధం విడనాడాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేసారు. నెల్లూరులో వర్క్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఇవ్వడాన్ని నిరసిస్తూ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలూరులో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి శంకర్, రవి, రాముడులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల ఇప్పటికే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు.పురపాలక శాఖ మంత్రి సొంత నెల్లూరు జిల్లాలో ఈ విధంగా ఏజెన్సీలకు ఇవ్వడంలో ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. అక్కడ ప్రయోగమని తెలిపి,రాష్ట్రమంతా అమలుచేయడానికి ఈ కూటమి ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. ఇదే జరిగితే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, కనీస వేతనం హక్కుగా ఉండదని, అప్పుడు జీతం ఎంతైనా తగ్గించి ఇచ్చే అవకాశం ప్రైవేట్ ఏజెన్సీలకు వస్తుందని తెలిపారు.ఈ నిర్ణయాలపై కార్మికవర్గం నెల్లూరులో సమ్మె చేస్తుండగా, అణచివేయాలని చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా అగ్గిరాజుకుని కాలిపోయేది ఈ ప్రభుత్వమే అని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు ఇందు, శ్రీను, పోలిరాజు, వెంకన్న, ఈశ్వరరావు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేసిన కార్మికులు

బలిజిపేట: వచ్చేనెల 3వ తేదీన పార్వతీపురంలో నిర్వహించనున్న జిల్లా సీఐటీయూ మహాసభలను విజయ వంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్మథరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బలిజిపేట ప్రజా సంఘాల కార్యాలయంలో సీఐటీయూ మండల నాయకురాలు లక్ష్మి అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మన్మథరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామూహిక వంటశాల విధానం తీసుకువచ్చి మండలానికి వంటశాల ఏర్పాటుచేయాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలి. కనీస వేతనాలు అమలు చేయాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పీఎఫ్ వర్తింపచేయాలని, ప్రతినెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏపీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు మన్మథరావు తెలిపారు. వాటిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.

తల్లికి వందనం అందరికీ ఇవ్వడం ఇదేనా?



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

సీతానగరం: పిల్లవిద్యాభివృద్ధికి తోడ్పతామని, ఇంట్లో ఎంతమంది చదువుకున్నా అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిని తల్లిబ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల నాయకులు రెడ్డి ఈశ్వరరావు, జి వెంకటరమణ అన్నారు. ఈ మేరకు మండలకేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అమలు చేయడంలో పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శించారు. మండలంలోని నిడగల్లులో వందమంది విద్యార్థులకు కుంటిసాకులు చెప్పి తల్లికివందనం పథకం ఆర్థిక సహాయం అందించక పోవడంపై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేసి తల్లులు బ్యాంక్ ఖాతాలకు లబ్ధి జమ చేయాలని కోరారు. లేని పక్షంలో తల్లికి వందనం పథకం అమలు కాని విద్యార్థుల తల్లులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజలను మోసం చేసేది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం



సీతానగరం: చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు నాయుడు

సూపర్ సిక్స్‌పేరుతో ప్రజలకు మోసం

సీతానగరం: చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ అమలు చేస్తామని చేయకుండా ప్రజలకు మోసం చేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బలగ శ్రీరాములునాయుడు అన్నారు. సీతానగరం మండలంలో జరుగుతున్న బాబుష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తామరఖండి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మన్మథరావు, వై శ్రీనివాసరావు గ్రామ పెద్దల సమక్షంలో ఇంటింటికి వెళ్లిన నాయకులు చంద్రబాబు మోసాలను ఆర్‌కోడ్ పత్రాలతో స్కాన్ చేసి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములునాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ ఎం.శంకరరావు, ఎంపీటీసీ గౌరీశ్వరి, గెడ్డలుప్పి, గాదెల వలస గ్రామాల సర్పంచ్‌లు అల్లుతిరుపతినాయుడు, బి.తిరుపతిరావు, పార్టీ మండల నాయకులు వై. గోపాల్, వి.వేణు, వెంకటాపురం ఎంపీటీసీ జి.శంకరరావు, శనపతి వెంకట్, పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో రైతులు



పార్వతీపురం రూరల్: బాలగుడబలో కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు

పార్వతీపురం రూరల్: కూటమి ప్రభుత్వంలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేయకుడా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మండల నాయకులు మండలంలోని బాలగుడబ గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మువ్వల సత్యంనాయుడు, ఎంపీటీసీ బడే రామారావు, మజ్జి శేఖర్, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు మడక విశ్వనాథం, యాండ్రాపు తిరుపతిరావు, బంకపల్లి వాసుదేవరావు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పార్వతీపురం రూరల్: 13వ వార్డులో సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ పట్టణ నాయకులు, స్థానికులు

పట్టణంలోని 13వ వార్డులో..

మున్సిపాలిటీలో గల 13వ వార్డులో అంబేడ్కర్ విగ్రహం నుంచి ఇందిరా కాలనీ వరకు ర్యాలీ నిర్వహించిన పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన వంచనను వివరించి ఇంటింటికి వంచన కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపాల్టీ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరీ, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ షఫీ, షేక్ జలాల్, బీసీ సెల్ అధ్యక్షుడు గొర్లి మాధవరావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు సర్విసెట్టి శ్రీనివాసరావు, కోలా సుధ, కౌన్సిలర్‌లు సువ్వాడ లావణ్య, వై.త్రినాథ, ఇన్‌చార్జిలు జి.పద్మావతి, జి. గాయత్రి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు చందాన ఆనంద్, రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు పట్టణ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.